
# వెన్నెల నవ్వింది

శ్రీమతి న్యాయపతి కమలారాంజీ



రామకృష్ణ డ్రెస్సింగుటేబుల్ ముందు నించుని దువ్విన క్రాఫింగ్‌నే పదిసార్లు దువ్వి అద్దంలో తన మొహాన్ని అటు ఇటు తిప్పి చూసుకున్నాడు. బాడీస్ప్రే తీసి చేతులెత్తి స్ప్రే చేసుకున్నాడు. లైట్‌గా పౌడరు రాసుకున్నాడు. బ్లాక్‌జీన్‌పాంటు మీద ఎల్లోకలర్ టీషర్టు టక్ చేసాడు.



## ప్రియుడితో చెట్టాపట్టాల్

ఆమె సినిమాలేమీ లేక వార్తల్లో లేదనుకుంటే పొరపాటే. ఇప్పుడు ప్రియుడితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ నేహా హాట్ టాపిక్ అయిపోయింది ముంబయ్‌లో. ప్రముఖ స్క్వాష్ ప్లేయరు రిత్విక్ భట్టాచార్యతో కలిసి రెస్టారెంట్లతో పాటు బీచ్‌లలోనూ దర్శనమిస్తోంది నేహాధూపియా. పదేళ్ల నుంచే అతను ఫ్యామిలీ ఫ్రెండ్ అని, తన తండ్రికి అతను చాలా బాగా తెలుసని కూడా చెబుతోంది. నేహాతో జట్టుకట్టాక అతను కూడా ఢిల్లీనుంచి ముంబయ్‌కి షిఫ్టయ్యాడు. ఇంతకు ముందు చేసిందంతా ఫ్రెండ్షిప్, ఇప్పుడు చేసేది లవ్ అని అంటున్నారు వీళ్లిద్దరి గురించీ తెలిసిన వాళ్లు. కానీ అతనికి మీడియా సపోర్ట్ లేకపోవడం వల్లే ఈమెతో ప్రేమలో పడ్డాడని, అందుకోసం అతనికి నేహా బాగా తోడ్పడుతోందని కూడా చెబుతున్నారు. త్వరలో పెళ్లికూడా చేసుకోబోతున్నారన్న వార్తలూ వినపడుతున్నాయి.

శాంతి అక్కడికి వచ్చింది. శాంతికి భర్తంటే చాలా ఇష్టం. అతనితో సరదాగా సినిమాలకి, షికార్లకి, ఫంక్షన్లకి తిరగాలని ఆమె కోరుకుంటుంది. ఆమె తండ్రి ధనవంతుడు. బాగా కట్న కానుకలిచ్చి కూతురి పెళ్లి ఆమె ఇష్టపడినవాడికిచ్చి చేసాడు. అందంగా తయారైన భర్తని మురిపెంగా చూసుకుంది శాంతి. ఆమె ఎర్రటి పట్టుచీర కట్టుకుంది. మెడమొయ్యలేనన్ని నగలు పెట్టుకుంది. చేతుల్నిండా బంగారు గాజులు పెట్టుకుంది. కుడి భుజానికి దండవంకీ తగిలించింది. కళ్లనిండా కాటుక, పెద్దబొట్టుతోపాటు ముడి, ముడిచుట్టూ పువ్వులు పెట్టుకుంది.

''ఏవండీ! నేను రెడీ అయిపోయేను. పిల్లలు కూడా రెడీ అయిపోయేరు. ఫంక్షనుకి బయలుదేరుదామా?'' అంది నవ్వుతూ శాంతి.

రామకృష్ణ ఇటు తిరిగి భార్యని ఎగాదిగా చూసి అదోలా మొహం పెట్టేడు. ''ఏనుగుకి పట్టుచీరకట్టి అలంకరించినట్టుగా వుంది.'' అనుకున్నాడు, ఆమెని చూడగానే. ఒక్కనిముషం అతని వదనంలో అశాంతి రేఖ తొంగిచూసింది. తడబడ్డాడు. చిరాగ్గా మొహం పెట్టి '' ఎక్కడికి?'' అన్నాడు.

''అదేనండి. రమ్య బర్త్‌డేపార్టీకి తప్పకుండారమ్మని జగదీష్ స్వయంగావచ్చి చెప్పేడు కదా..'' అంది భర్తవైపు వింతగా చూస్తూ.

''ఓ. అదా. నువ్వెందుకు? నేనొక్కడ్నీ వెళ్లి వచ్చేస్తాలే. ఇంతమంది కట్టకట్టుకు వెళితే ఏమనుకుంటారు వాళ్లు?!'' అసహనంగా మొహం పెడుతూ అన్నాడు రామకృష్ణ.

''అదేంటండీ అలా అంటారు! జగదీష్ మమ్మల్ని కూడా రమ్మని మరీ మరీ చెప్పేడు కదా.''

''అయితే మీరెళ్లండి. నేను రాను.'' అన్నాడు రామకృష్ణ మొండిగా.

శాంతికి చిరాకు, దుఃఖం రెండూ కలిగేయి.

''మీరు రెడీ అవుతూంటే పార్టీ కోసమేనని సరదాపడ్డాను. ఇప్పుడలా అంటున్నారేంటి?''

''చాలు. ఇంక ఆపు. అయినా నీ అవతారం ఏమిటి? గంగిరెద్దులా వున్నావు. అద్దంలో నీ ఆకారం ఒకసారి చూసుకో. తెలుస్తుంది. మనిద్దరం కల్సి పార్టీకెళ్తే తల్లీ కొడుకులనుకుంటారు చూసినవాళ్లు.'' వళ్లు మండిపోయి గట్టిగా అరిచేడు.

శాంతి త్రుళ్లిపడింది. అతని మాటల్లోని భావం అర్థమైంది ఆమెకి. దుఃఖాన్ని దిగమింగుకుంటూనే ''పోనీ. పిల్లల్నైనా తీసుకువెళ్లండి. సరదాపడ్తారు.'' అంది సర్దుకుపోయే ధోరణిలో.

''వద్దులే. మాటిమాటికి డాడీ. డాడీ అంటూ నావెనకే తిరుగుతారు. అయినా వాళ్లకి పరీక్షలు దగ్గరపడ్తున్నాయి కదా. చదువుకోమని చెప్పు.''

రామకృష్ణతో వాదించడం ఇష్టంలేక వూరుకుంది శాంతి.

రామకృష్ణ ఆ ఫంక్షనుకి వెళ్లాడు.

కొంతమంది పెళ్లయిన మగాళ్లకి పెళ్లికాని అమ్మయిలతో రాసుకుని పూసుకుని సరదాగా జోకులేస్తూ మాట్లాడ్డం అమ్మాయిల్ని నవ్వించడం సరదా. ఒక్కొక్కసారి సమయాన్నిబట్టి తనకింకా పెళ్లి కాలేదని కోతలు కొయ్యడం..అదొక థ్రిల్.. ఆనందం. పక్కన పెళ్లాం వుంటే అలాంటి ఆటలు సాగవు. అందులో ఆ పెళ్లాం మెతగ్గా వున్నా, అనాకారిగా వున్నా, అమాయకంగా వున్నా, లావుగా వున్నా వెంట తిప్పడానికి అస్సలు యిష్టపడరు. ఏవో కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటారు. రామకృష్ణ ఆ కోవకి చెందినవాడే!?

మరొకరోజు ఆఫీసు పిక్నిక్ జరిగింది. శాంతికి

పిక్నిక్‌లంటే చాలా సరదా.

"ఏవండీ! ఆఫీసుపిక్నిక్‌కి అందరూ ఫామిలీస్‌తో వెళ్తున్నార్ట?"

"అయితే ఏమిటంటావు?" అన్నాడు విసుగ్గా.

శాంతి ఏమిటి మాట్లాడుతుందో ముందే గ్రహించాడు రామకృష్ణ. అందుకే ఎక్కడలేని విసుగూ వచ్చేసింది. ఈమధ్య శాంతి ఏది మాట్లాడినా చిరాగ్గా, విసుగ్గా, కోపంగా మొహంపెడుతున్నాడు.

"నేనూ వస్తానండీ." అంది శాంతి భయంగానే.

"నువ్వా! ఎందుకులే మీ నాన్న రోడ్డురోలరు లాంటి నిన్ను నాకు అంటగట్టేడు. కట్నం ఇచ్చి నా నోరు నొక్కాడు. జీవితమంతా ఏడిపించుకు తినడానికి నువ్వుచాలు. ఆ జగదీష్ పెళ్లాం గిరిజ చూడు. ఎంత నాజూగ్గా వుంటుందో? ఇద్దరుపిల్లల తల్లైనా ఇంకా పెళ్లికాని పిల్లలా కనిపిస్తుంది!


నువ్వూ వున్నావు ఎందుకూ!? అక్కడ అందరూ మనిద్దర్నీ చూసి నవ్వడానికా? ఇంట్లోనే వుండు తల్లీ. నిన్ను పదిమంది ముందుకీ తీసుకెళ్లి 'ఇది నాపెళ్లాం' అని చెప్పుకునే సాహసం నాకు లేదు. నాతో ఎప్పుడూ ఎక్కడికీ వస్తానని అనకు. నా మానాన నన్ను బ్రతకనీ." కస్సుబుస్సులాడుతూ అంతెత్తు ఎగిరేడు రామకృష్ణ.

అవమానంతో కళ్లంట నీళ్లు తిరిగాయి ఆమెకి. దుఃఖాన్ని ఆపుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ లోపలికి వెళ్లిపోయింది శాంతి. ఆలోచనలు ఆమె మనసుని చుట్టుముట్టాయి.

తనిప్పుడిలా లావుగా అయిపోయింది కానీ పెళ్లయిన కొత్తలో సన్నగానే వుండేదాన్ని. ఆయన తనని క్షణంకూడా వదిలేవారు కాదు. 'నిన్నూ నీ అందాన్ని చూస్తుంటే నన్ను నేను మర్చిపోతున్నాను శాంతీ! రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి' అనేవారు ఎంతో మురిపెంగా. ఆఫీసుకెళ్లమని బతిమాలినా వెళ్లేవారుకాదు. 'నిన్ను వదిలి క్షణం కూడా వుండలేకపోతున్నాను శాంతీ!' అనేవారు తన కౌగిట్లో వుక్కిరిబిక్కిరి చేసేస్తూ...ఏదో ఒక వంకతో ఆఫీసు ఎగ్గొట్టి ఇంట్లోనే వుండిపోయి తన కొంగుపట్టుకుని తిరిగేవారు. అలాంటిదిప్పుడు అదంతా మర్చిపోయేరు! ఇప్పుడు లావెక్కానని ఆయన అలా ప్రవర్తించడం ప్రతీదానికీ వెక్కిరించడం, విసుక్కోవడం, కోపంతో అరవడం, నిర్లక్ష్యం చేసి మాట్లాడ్డం... తన మనసు ఎంత గాయపడుతోందో ఆయనకి తెలీడం లేదు."

వెంటనే ఆమె అంతరాత్మ ఆమెని నిలదీసింది. "అతని తప్పు కొంత వుంటే వుండొచ్చు. కానీ నీ తప్పుకూడా వుంది శాంతీ! తినడానికే పుట్టినట్టుగా రోజంతా ఏదో ఒకటి తింటూనే వుంటావు. మనం బ్రతకడానికి తినాలి కాని తినడానికి బ్రతక్కూడదు." అనే విషయం నీకు తెలిసే వుంటుంది. నీ మొగుడు నీ చేతుల్లోంచి జారిపోకుండా వుండాలంటే, నీ సంసారం విచ్ఛిన్నం కాకుండా వుండాలంటే నీలో కూడా మార్పు రావాలి. అతనికి నచ్చిన విధంగా వుండడం నువ్వు నేర్చుకోవాలి. డబ్బుంటే సరికాదు. బాడీఫిగరు మెయిన్‌టెయిన్ చెయ్యాలి. కష్టపడితే సాధించలేనిదంటూ ఏదీ లేదు. నువ్వు సన్నగా, నాజూగ్గా తయారవ్వాలి. అతనికి నచ్చినట్టుగా అలంకరించుకోవాలి! ఆప్యాయంగా మాట్లాడి అతన్ని నీవైపుకి తిప్పుకోవాలి. కొంచెం కష్టమైనా ప్రయత్నించు. విజయం సాధించు."

అంతరాత్మ ఆ విధంగా హెచ్చరించగానే ఆమె మెదడు చురుగ్గా పనిచెయ్యడం మొదలెట్టింది. ఏడుస్తూ కూర్చుంటే సమస్య పరిష్కారం అవదని ఆమెకి తెలుసు. ఆమె మనసులో అప్పటికే ఒక ప్రణాళిక రూపుదిద్దుకుంది. తను ఎంతవరకు విజయం సాధిస్తుందన్నది ఇంకా సందేహాస్పదంగానే వుంది. తన పెళ్ళప్పుడు చూసినవాళ్లెవరూ ఇప్పుడు తనని అసలు పోల్చుకోలేరు. అంత వళ్ళు వచ్చేసింది. "మగాళ్లు ఎంత స్వార్థపరులు! తమ సుఖం తమ సంతోషం కోసమే ఆరాటపడుతారు! కాని ఆడదానికి మనసుందని ఆ మనసుని కష్టపెట్టకుండా ప్రవర్తించాలని ఎంతమంది మగాళ్లకి తెలుసు?!" ఆలోచిస్తున్నకొద్దీ ఆమెకి మతిపోతోంది. మనసు బాగులేక పిల్లలిద్దర్నీ తీసుకుని ఆర్.కె.బీచ్‌కి వెళ్లింది. అక్కడ కూడా అవే ఆలోచనలు! పిల్లలు




ఈడు... జోడు
అందం... ఐశ్వర్యం
కళ్యాణం... కాకతీయ !



3 దశాబ్దాలుగా 4 రాష్ట్రాల్లో 30 నగరాలలో వేలాది వివాహాల సంధానకర్త అయిన కాకతీయ మ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మీ ఇంట కళ్యాణ కాంతులు విరియాలని ఆకాంక్షిస్తోంది. నేడే మీ సమీప బ్రాంచ్‌ను సందర్శించండి. మీ కలల భాగస్వామిని కలుసుకోండి.

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్


103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073. ఫోన్ : 040-2374 7777, 09396 999 999

FREE Online Registration & FREE search

AN ISO 9001:2000 ORGANISATION

www.kaakateeya.com www.telugumarriages.com
www.kannadamarriages.com www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | టి. నగర్ | 093400 99993 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | | |




సముద్రపు అలలతో ఆడుకుంటున్నారు. శాంతి ఇసుకలో పిచ్చిగీతలు గీస్తూ ఆలోచనల్లో మునిగిపోయింది.

"మమ్మీ!మమ్మీ! డాడీ చూడు అల్లక్కడ వున్నారు." పరుగెత్తుకుంటూ వచ్చి చెప్పేరు పిల్లలు. చటుక్కున తల తిప్పి చూసింది శాంతి. దూరంగా రామకృష్ణ ఎవరో అమ్మాయితో సరదాగా మాట్లాడుతూ ఆమె భుజం మీద చేయి వేసి దగ్గరగా నడుస్తున్నాడు. అతను ఇటువైపు చూడలేదు. వాళ్లిద్దరూ నవ్వుకుంటూ, ఒకరిమీద ఒకరు పడిపోయినట్టుగా నడుస్తూ వెళ్లిపోతున్నారు.

శాంతి పరిస్థితి వర్ణనాతీతం. ఆ దృశ్యం చూడగానే ఆమెకి ఒక్కసారిగా తను అగాథంలో కూరుకుపోతున్నట్టుగా అనిపించింది. షాక్ తగిలిన దానిలా మాటా పలుకూ లేకుండా అలా వుండిపోయింది. ఈమధ్య రామకృష్ణ ఎవరో అమ్మాయితో తిరుగుతున్నాడని చూచాయగా తెలిసింది. అయినా ఏం చెయ్యాలో తెలియక వూరుకుంది.

"పదండి. వెళ్లిపోదాం." అని పిల్లల్ని తీసుకుని ఇంటికి వచ్చేసింది.

పిచ్చిపిచ్చి ఆలోచనలతో ఆమె మనసు బరువెక్కింది.

ఆరోజు రాత్రి రామకృష్ణ ఇంటికి రాలేదు. భర్త కోసం ఎదురుచూసి చూసి రాత్రంతా నిద్రపోలేదు ఆమె. వరుసగా మూడురోజులదాకా ఇంటి గుమ్మం తొక్కలేదు రామకృష్ణ. అతను ఇందిర అనే అమ్మాయితో తిరుగుతున్నాడని, ఆఫీసుక్కూడా సరిగ్గా రావడంలేదని ఆఫీసుస్టాఫంతా చెవులు కొరుక్కుంటున్నారు. ఆఫీసు ప్యూన్ వీర్రాజు చాలా మంచివాడు. వాడు ఎప్పటికప్పుడు రామకృష్ణ వివరాలన్నీ శాంతికి చేరవేస్తూవుంటాడు.

"అమ్మా! మీరు నాకూతురిలాంటివారు. రామకృష్ణబాబు పక్కదారులు తొక్కుతున్నారు. ఆ బాబుని తిరిగి మీ దార్లోకి తెచ్చుకోవాలమ్మా." అని చెప్పేడు. వెంటనే శాంతికి బ్రతుకుమీద విరక్తి కలిగింది. కాని తను ఓడిపోకూడదు. పట్టుదలతో అనుకున్నది సాధించాలి. ఆమెలో పంతం పెరిగింది.

బాగా పేరున్న బ్యూటీకేర్ సెంటర్‌లో చేరి వెయిట్‌రిడక్షన్ ట్రీటుమెంటు తీసుకోవడం మొదలెట్టింది. అదికాక ఎక్సర్‌సైజులు, యోగా, ప్రాణాయామం కూడా చేస్తున్నది. ఫుడ్ రెస్ట్రిక్షన్ కూడా చేస్తున్నది. బాగా డైటింగు చెయ్యడంతో రెండు నెలల్లో ఆమెలో వూహించలేనంత అందమైన మార్పు వచ్చింది. చాలా కష్టపడింది శాంతి. హెయిర్‌స్టయిల్ మార్చేసింది. పట్టుచీరలు, నగలు, ముడి, ముడిచుట్టూ పువ్వులు మానేసింది. జుత్తు అందంగా కత్తిరించుకుని పోనీటైలు వేస్తున్నది. చుడీదార్లు వేసుకోవడం మొదలెట్టింది.

రామకృష్ణ కేంపులని చెప్పి ఇందిర ఇంట్లోనే మకాం పెట్టాడు. కొన్నాళ్లకి ఇందిర చైతన్య అనే అబ్బాయితో తిరగడం మొదలెట్టింది. ఫలితంగా రామకృష్ణను నిర్లక్ష్యం చెయ్యసాగింది. ఆమెతో గొడవపడిన తర్వాత ఇల్లు గుర్తుకొచ్చింది. సడన్‌గా ఒకరోజు ఇంటికి వచ్చాడు రామకృష్ణ. మొదట శాంతిని చూసి గుర్తుపట్టలేకపోయేడు. ఆరోజు అద్దాల చుడీదార్ వేసుకుంది శాంతి. డ్రస్‌లో వున్న శాంతిని చూసి ఎవరో కొత్త అమ్మాయి అనుకున్నాడు. అతను శాంతితో మాట్లాడ్డానికి రెండు మూడుసార్లు ప్రయత్నించాడు. కాని శాంతి జవాబు చెప్పలేదు. ముభావంగా వుంది. సూట్‌కేస్‌లో బట్టలు సర్దింది. ఆమె పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. శాంతిపుట్టిల్లు ఆ వూరే. రామకృష్ణ ఎన్నిసార్లు పిలిచినా ఆమె పలకలేదు. ఇంతలో ఆఫీసు ప్యూన్ వీర్రాజు వచ్చేడు.

"ఏంటి వీర్రాజు! ఎందుకొచ్చేవు?" చిరాగ్గా ప్రశ్నించాడు రామకృష్ణ.

"బాబూ! మీరేమనుకోనంటే ఒక మాట!" అన్నాడు వీర్రాజు.

"చెప్పు." అన్నాడు రామకృష్ణ విసుగ్గా.

"అమ్మగారు వెళ్లిపోయేరండీ. మరి ఇక్కడికి రానని చెప్పమన్నారు. అంతేకాదు బాబూ! వాళ్ల బావ ఎవరో అమెరికా నుండి వచ్చేడట. అతన్ని పెళ్లిచేసుకుంటున్నారు అమ్మగారు!"

ఆమాట వినగానే రామకృష్ణ విసుగు, చిరాకు, నిర్లక్ష్యం అన్నీ మాయమైపోయేయి. అతనిలో కొత్తగా కంగారు, భయం చోటు చేసుకున్నాయి. ఇదేమిటి కథ అడ్డం తిరిగింది అనుకున్నాడు.

"నిజంగా పెళ్లి చేసుకుంటున్నదా? నెమ్మదిగా ఏం ఎరగనట్టుండే శాంతేనా అంతపని చేస్తోంది?" అతను నమ్మలేకపోతున్నాడు.

శాంతి వీర్రాజుని అలా చెప్పమని చెప్పి పంపించిందన్న విషయం రామకృష్ణకి తెలీదు. రామకృష్ణ బెంబేలెత్తిపోతున్నాడు.

"నో. వీల్లేదు. అలా జరగడానికి వీల్లేదు. గంగిగోవులాంటి నా శాంతి పరాయి సొత్తు కాకూడదు."

వెంటనే ఆటో చేయించుకుని శాంతి దగ్గరికి వెళ్లేడు.

"శాంతీ! శాంతీ!" ఆర్ద్రంగా పిలిచేడు.

"నువ్వు... నువ్వు... మళ్లీ పెళ్లి చేసుకుంటున్నావా?" ఎలాగో అనగలిగాడు.

"ఏం నేను మనిషిని కానా! నాకు కోరికలు వుండవా? వివాహబంధానికి, భార్యాభర్తల అనుబంధానికి మీరు విలువ యివ్వనప్పుడు నేనెందుకివ్వాలి?" ఆమె మాటలు తీక్షణంగా వున్నాయి. రామకృష్ణకి కళ్లముందున్న చీకటి తెరలు తొలగిపోయాయి.

"నన్ను క్షమించు శాంతీ! నాకళ్లు తెరిపించేవు. ఏదో తొందరపాటుతనం వల్ల ఆలోచనా జ్ఞానం నశించి తప్పుతోవ పట్టేను. నువ్వు నా ధర్మపత్నివి. ఇహమీదట నీ మనసు కష్టపెట్టే పనేదీ నేను చెయ్యను. నన్ను నమ్ము." అతని కళ్లు చెమ్మగిల్లాయి. శాంతి నవ్వుతూ అతనివైపు చూసింది. ఆమె కళ్లనుండి ఆనందబాష్పాలు రాలాయి.

"అవునూ! నువ్వింత స్లిమ్‌గా ఎలా తయారయ్యేవు? వెరీగుడ్. యు ఆర్ లుకింగ్ వెరీ బ్యూటిఫుల్!" ఆమెని దగ్గరకు తీసుకంటూ మనస్ఫూర్తిగా అన్నాడు.

కిటికీలోంచి పల్చగా పరచుకుంటున్న వెన్నెల వారిని చూసి నవ్వింది.

★